
# మంత్రివర్గ విస్తరణం





- వారం పది రోజుల్లో కొలిక్కి వచ్చే చాన్స్
- లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే!
- హైకమాండ్ వద్ద తర్జన భర్జన
- సీఎం, పీసీసీ చీఫ్ అభిప్రాయాల సేకరణ
- ప్రస్తుతం నలుగురితో విస్తరించే యోచన
- తెరపైకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేరు
- వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు చోటు!

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై ఆ పార్టీ అధిష్ఠానం వద్ద మరోమారు కదలిక వచ్చింది. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లినప్పుడు పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణగోపాల్‌తో జరిగిన సమావేశంలో టీపీసీసీ కార్యవర్గంతోపాటు మంత్రివర్గ విస్తరణపైనా చర్చించారు. ఈ రెండు అంశాలపై నలుగురి అభిప్రాయాలనూ కేసీ వేణుగోపాల్ తీసుకున్నారు. వారి అభిప్రాయాలు, అధిష్ఠానం సేకరించిన ఇతరత్రా సమాచారం, సామాజిక సమీకరణాలు, ఉమ్మడి జిల్లాల వారీ ప్రాతినిధ్యం తదితరాలను పరిగణనలోకి తీసుకుని కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఈ దఫా విస్తరణలో నలుగురికే చాన్స్ ఉండవచ్చని అంటున్నారు. మరో వారం పది రోజుల్లో ఈ కసరత్తు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని, రాని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే విస్తరణ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాగా, అధిష్ఠానం వద్ద జరిగిన సమీక్షలో మాదిగ (ఉపకులం) కోటా కింద స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై చర్చించారు. మాల సామాజికవర్గం నుంచి గడ్డం వివేక్ వెంకటస్వామి పేరుపై చర్చ జరిగింది. రెడ్డి సామాజికవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెలమ సామాజికవర్గం నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, ముదిరాజ్ సామాజికవర్గం నుంచి వాకిటి శ్రీహరి, లంబాడా వర్గం నుంచి బాలునాయక్ పేర్లపై ప్రధానంగా అభిప్రాయ సేకరణ జరిగినట్లు తెలుస్తోంది.

లోక్‌సభ ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజికవర్గ నేతను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి బెర్తు ఖరారైనట్లేనని చెబుతున్నారు. మాదిగ వర్గం నుంచి కడియం శ్రీహరి పేరు పరిశీలనలో ఉన్నా.. ఆయనపై ప్రస్తుతం అనర్హత కత్తి వేలాడుతోంది. ఈ నెల 18న సుప్రీంకోర్టు స్పందనను బట్టి నిర్ణయం ఉంటుందని అంటున్నారు. ఇక వివేక్ కుటుంబానికి ఇప్పటికే ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి ఉండడం ఆయనకు అవరోధంగా మారింది. పైగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకే చెందిన ప్రేమ్‌సాగర్‌రావు.. వివేక్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మద్దతుతో ఆయన తన వంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక నిజామాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్‌ల పేర్లపై నిర్ణయం తీసుకునే విషయంలో అధిష్ఠానం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఎస్టీ లంబాడా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది. ఆ వర్గంలో సీనియర్‌గా బాలునాయకే కనిపిస్తున్నారు. అయితే అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకుంటామనే హామీ మేరకే రాజగోపాల్‌రెడ్డి పార్టీలో తిరిగి చేరారని, ఆ హామీని నెరవేర్చాలంటూ ఆయన పట్టు బడుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉండడం, జిల్లాకు చెందిన బాలునాయక్ రేసులో ఉండడంతో వారిద్దరిపై అధిష్ఠానం తర్జనభర్జన పడుతోంది. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి టి.రామ్మోహన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. హామీలు, సామాజిక సమీకరణలు, రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్‌ల అభిప్రాయాలతో ముడిపడి ఉన్నందున.. జటిలంగా ఉన్నవాటిని పెండింగ్‌లో పెట్టి, ఈ దఫా విస్తరణలో నలుగురినే తీసుకునే అవకాశం ఉందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, సీనియర్ అధికార ప్రతినిధులను అధిష్ఠానం వారంలోపే ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి మూడు పేర్ల చొప్పున అధిష్ఠానానికి రేవంత్, భట్టి, మహేశ్‌గౌడ్, ఉత్తమ్ ఇచ్చినట్లు తెలిసింది. రెడ్డి, ఎస్సీ మాదిగ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ వర్గాల నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్లను తీసుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. రెడ్డి సామాజికవర్గం నుంచి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిల పేర్లు పరిశీలనకు ఇచ్చారు. ఎస్సీ మాదిగ నుంచి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. లంబాడా వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్, టీపీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ల పేర్లు పరిశీలిస్తున్నారు. ముస్లిం మైనారిటీల నుంచి ప్రస్తుత కార్యనిర్వాహక అధ్యక్షుడు అజరుద్దీన్, నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఫిరోజ్‌ఖాన్, పార్టీ నేత ఫహీం ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఈసారి అధికార ప్రతినిధులను పరిమిత సంఖ్యలో తీసుకోవాలన్న ఆలోచనలో ఉన్న అధిష్ఠానం.. కార్యనిర్వాహక అధ్యక్షులతోపాటుగా వారి నియామకాన్నీ జరపనుంది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకం విషయంలోనూ పార్టీ నాయకత్వం తర్జన భర్జన పడుతోంది. ప్రతి జిల్లాకూ ప్రాతినిధ్యం దక్కేలా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కూర్పు జరుగుతోంది. ఈ క్రమంలో పార్టీలోకి కొత్తగా వచ్చినవారు, పదేళ్లుగా పార్టీనే అంటిపెట్టుకున్నవారి మధ్య వివాదం నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో పార్టీపై విమర్శలు చేసి.. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనేక మంది నాయకులు ఆ తర్వాత తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ పూర్వ పదవులు తిరిగి దక్కించుకునేదుకు వారు ప్రయత్నాలు చేస్తుండగా.. పార్టీలోనే ఉండి ఆయా పదవులు ఆశిస్తున్నవారు అభ్యంతరాలు చెబుతున్నారు.




# నవభూమి తెలంగాణ అనుబంధం

12 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


## అడిగేది ఎవర్రా...?
# అంతా మా ఇష్టం...!

- మాజీ బడా నాయకుడి కనుసన్నలలో అక్రమ నిర్మాణం
- మున్సిపల్ అధికారులు పేరుకు మాత్రమే.!
- కాసుల "గుమ్మ" రిస్తే కునుకు నిద్ర తీస్తారా
- కమర్షియల్ షెట్టర్లతో అక్రమ నిర్మాణాలు
- ఒకసారి కూలగొట్టినా
- డోంట్ కేర్ అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఏం...కుతున్నారు!?
- బండ బూతు పురాణంతో ఎగసిపడుతున్న స్థానికుల అగ్రహజ్వాలలు
- నాగారం నుంచి రాంపల్లి వెళ్ళే సత్యనారాయణ కాలనీ మెయిన్ రోడ్డు పక్కన పర్మిషన్ లేని నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోరా...?







**నాగారం,ఫిబ్రవరి11,(నవభూమి న్యూస్):** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలు అతిక్రమించి అక్రమ భవనాలు నిర్మిస్తే కూల్చేస్తాం... నోటీసులతో సరిపెడతాం ... మునిసిపల్ అధికారుల మాటలు పైపై బెదిరింపులు...!?

అక్రమ నిర్మాణాలకు వంతపాడడంలో అసలు కథ ఏమిటో తెలియదు? నిత్యం చెప్పేది మాటల వరకే కానీ ఆ మాటలకు, చేతలకు పొంతన ఉండదు? కాసుల గుమ్మరిస్తే చాలు.. అక్రమమైన సక్రమం అయిపోతాయి. అదంతే.. రూల్స్ అలానే మారుతాయి.. అదీ నాగారంలోని మాజీ నాయకుడి పలుకుబడి.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నాగారం మున్సిపాలిటీలో అందినకాడికి దండుకుంటూ జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపల్ శాఖ సీఎం వద్దనే ఉన్నప్పటికీ నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లెక్క చేయకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి మాటలు నాగారం మున్సిపల్ అధికారులకు వర్తించదట. ముఖ్యంగా సిడిఎంఎ కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగం పై దృష్టి సారించకపోవడంతో చోషనీయం. ఇదే అదనుగా నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్నచందంగా తయారయింది. కింది స్థాయిలో ఏం జరుగుతుందో ? అనేది సిడిఎంఎ కమిషనర్ కు తెలియదా.. ? ఇక నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో అవినీతికి అలవాటు పడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారుల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నాగారం మున్సిపాలిటీ పరిధి నాగారం నుంచి రాంపల్లి కి వెళ్ళే మెయిన్ రోడ్డు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా ఒక స్థానిక మాజీ బడా నాయకుడి అండదండలతో ఏకంగా అంతస్తుల కమర్షియల్ నిర్మాణం పనులు చక చక సాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై పలుమార్లు కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన చూడి చూడనట్లు వ్యవహరించడం, పైగా అది ఒక మాజీ బడా రాజకీయ నాయకుడి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం. ఐనా దీన్ని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావుతీస్తున్నది. ఏదేమైనా సిడిఎంఎ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తున్న నాగారం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇదే విషయంపై నాగారం మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరితే.. సరే, అలాగే అంటూ చర్యలు తీసుకుంటాం అంటూ నామ మాత్రం వివరణతో సరిపెట్టుకోవడం దేనికి సంకేతం అంటూ స్థానిక ప్రజలు నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి వినతి పత్రం**

**32 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు**

**టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:**–సంగారెడ్డి బి ఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 32 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కి తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి స్టేడియం కు సంబంధించిన ప్రతిపాదనలు అందచేయడం జరిగింది. అందులో ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబ్బడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్,వాలీ బాల్, జిమ్,మరియు ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్,ఫుట్ బాల్,హాకీ,ఖో ఖో,బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయుటకు గాను సుమారు 32 కోట్ల రూపాయల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ రామచందర్ నాయక్ కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# హరిత సేన మండల ఇంచార్జ్‌గా రమేష్ గౌడ్



**జన్నారం, నవభూమి:**–హరితసేన గ్రీన్ ఇండియా చాలెంజ్ సంస్థ మండల ఇన్చార్జిగా బాధంపెల్లి కి చెందిన రమేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థకు చెందిన డైరెక్టర్లు రాఘవ యాదవ్, బాధావత్ పూర్ణచందర్ నాయక్ లు పోడేటి రమేష్ గౌడ్ కు ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు

# రాఘువేంద్ర విద్యా సంస్థల ఆధ్వర్యంలో మోటివేషనల్ ప్రోగ్రాం



**జన్నారం, నవభూమి** :–పిల్లల్లో ఉన్న నైపుణ్యతను వెలుగు తీయడానికి మోటివేషనల్ నిర్వహిస్తున్నారు. జన్నారం మండలంలోని రాఘువేంద్ర విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో గురువారం మోటివేషనల్ సెమినార్ నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న నైపుణ్యతను మరియు పాజిటివ్ క్రియేటివిటీ ని వెలికితీయడానికి సుదీర్ సంద్ర కౌన్సిలర్ మరియు సైకాలజిస్ట్, రాజేందర్ బొల్ల మోటివేషనల్ స్పీకర్ వారి చేత మెగా సెమినార్ ను నిర్వహిస్తున్నామని తెలుపడానికి చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తప్పకుండా వచ్చి మీ పిల్లల డెవలప్మెంట్ పై ఎలా ప్రభావం పడుతుంది, దానిని తెలుసుకోవడానికి ఈ సెమినార్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క తల్లిదండ్రి తప్పకుండా రావాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

■ **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:**–స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపిటిసి ,జెడ్ పిటిసి, గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ , ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ లు మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని అన్నారు .ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు , పి ఓ లకు ,ఏ పి ఓ లకు మాస్టర్ ట్రైనీలచే శిక్షణ ఇవ్వడం జరుకుతున్నదని , శిక్షణ లో నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు . ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 11 తేదీన ఆర్ ఓ లకు ,ఏ ఆర్ ఓ లకు జహీరాబాద్ , నారాయణఖేడ్ , సంగారెడ్డి డివిజన్లలోనూ, 12,13 తేదీలలో పి ఓ లకు ,ఏ పి ఓ లకు ఆయా మండల ప్రధాన కార్యాలయాలలోను , 15 తేదీన ఎంపిటిసి ,జెడ్ పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణకార్యక్రమం ఉంటుందని తెలిపారు .అనంతరం మాస్టర్ ట్రైనర్ సంగమేశ్వర్ నామినేషన్ల ప్రక్రియ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు . ఈ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి , ట్రైనీ కల్లెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా , ఎన్నికల నోడల్ అధికారులు , రెవెన్యూ డివిజినల్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు .

# శస్త్ర చికిత్స కోసం ఎల్ఓసి అందజేత



**చేగుంట ఫిబ్రవరి 12 నవభూమి:**శస్త్ర చికిత్స కోసం 2.50.000/- వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన యాదగిరి కి వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి 2.50.000/- వేల రూపాయల చెక్కును మంగళవారం రోజున హైదరాబాద్ లో అందజేశారు. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగపడుతుందని నిరుపేదలైన రైతులకు పేదవారికి ఎల్వోసీ ద్వారా ఎంతగానో మేలవుతుందని తెలిపారు ఆపరేషన్ కొరకు 2.50.000/- మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ తాడెం వెంగళరావు, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, రెడ్డిపల్లి గ్రామం అధ్యక్షుడు నరసింహ. కన్యరం సతీష్ తదితరులు ఉన్నారు

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హస్టల్లో వైద్య శిబిరం





**టేకులపల్లి ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం మంగళవారం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించారు. అనంతరం పిల్లలకు క్షయ కుష్టు వ్యాధులపై చర్మవ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యకరమని అన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని, అలాగే రెండు పూటలా స్నానం చేయాలని, వదులుగా ఉన్న బట్టలు ధరించాలని, తడి బట్టలు ఉపయోగించరాదని, పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధిత అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాపిస్తాయని తెలిపారు. తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడె అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్ టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, స్టాఫ్ నర్స్ రేష్మ, వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, మజహారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళితున్ని పూజారి చేశారని అక్కసుతో రంగరాజన్‌పై మతోన్మాద ముక్కదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

### జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్



**వికారాబాద్-నవభూమిప్రతినిధి-** చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగనాజన్ ఓ దళితున్ని పూజారి చేసి తన భుజాలపై ఎత్తుకొని కులవివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకే ఆయనపై కుల పిచి మంతోన్మదులు ముక్కుమడి దాడికి పాల్పడ్డానీ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తూ%శీ%ది.వీర రాఘవరెడ్డి అతని మతోన్మది అనుచరులు కుల వ్యవస్థ రక్షించడానికి రామరాజ్య స్థాపన మతోన్మాద సమస్తను స్థాపించారని అన్నారు. రంగరాజన్ ఇంటిపై దాడి చెయ్యడమే కాకుండా బూతుల పాద జలంతో దూషిస్తూ భౌతిక దాడి చెయ్యడం ..ఉన్మాదనికి ప్రతిరూపం ఈ గట్టనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు.గతంలో ఇలానే ఒక దళిత అర్చకుని ఆధ్యాత్మి గురువుగా తీర్చిదిద్దారు.దళితులను అర్చకులుగా మారుస్తున్నారని కక్షగట్టి ఆర్ ఎస్ ఎస్ %ఎప్త్రజూం% సంస్థలకు చెందిన వ్యక్తులు గతంలో దాడులకు పాల్పడ్డారు నేడు కూడా గంగనాథన్ అతని కుమారునిపై 30మందికిపై గా యువకులు దాడులకు పాల్పడ్డారు వీరిపై విరివేనుల్కల ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కటినంగా శిక్షించాల నీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ ము చూడాలని అన్నారు. పూజారులకు రక్షణగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చెయ్యాలను పోరుతున్నాం.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గిరిజన సంఘం ల జిల్లా నాయకులు సుదర్శన్ శ్రీను నాయక్, శ్రీను కుమారులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి బరిలో సుధన్‌లాల్ నాయక్

### విద్యావంతుడు ప్రజా అభివృద్ధి పై పూర్తి అవగాహన



**జన్నారం,నవభూమి:-** త్వరలో జరగబోయే మండల జడ్పిటిసి అభ్యర్థిగా రిజర్వేషన్ కలిసివస్తే బరిలో ఉంటానని మండల కేంద్రానికి చెందిన లావుడ్యా సూదన్ లాల్ అన్నారు. విద్యావంతునిగా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నానని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేశానని తెలిపారు. ప్రజా అభివృద్ధి పై పూర్తి అవగాహన మౌలిక సదుపాయాలు కల్పించడంలో యువకులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. కాగా గతంలో గతంలో ఎమ్మెల్యేగా సైతం పోటీ చేశారు. మండల ప్రజలకు సుపరిచితుడు యూత్ పాలోయింగ్ ఎక్కువ.

## పెద్దమ్మ గుడి దేవాలయంలో చండీ హెూమం

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో బుధవారం పౌర్ణమి రోజున నిర్వహించే చండీ హెూమం జరిపించనున్నారు. ఈ చండీ హెూమంలో జరిపించుకునే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు అలుగుతాయని అన్నారు. ఆర్థిక బాధలు తొలగి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని, వేదాలు చెబుతున్నాయని అన్నారు. చండీ హెూమంలో పాల్గొనే భక్తులు ముందుగా కాని అదే రోజు గాని రూ2516 చెల్లించి టికెట్ పొందాలని, మీ గోత్రనామ ము లు నమోదు చేసుకోవాలని అన్నారు.

## ఎన్నికల నిర్వహణ నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- గ్రామపంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ






**సంగారెడ్డి బ్యూరో నవ భూమి:** గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ,జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహా య రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమని అన్నారు . నియమ నిబంధనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన కరదీపిక (హ్యాండ్ బుక్ ) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సిన రోజు నుండి , నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకనుగుణంగా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహారణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్ లో ఉపసంహారణ కోసం అభ్యర్థులు కాకుండా వారి తరఫున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతేనే ఉపసంహారణకు అనుమతించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని ,ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు . అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్ సమర్పిస్తే అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి ,ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటి అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతిరోజు త్వరితగతిన డైలీ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించాలని, సంబంధిత వెబ్సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు . ఉపసంహారణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు లినోటాలి సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల ను నిర్వర్తించాలని ఎన్నికల అధికారులకు హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జానకి రెడ్డి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, ఏ పీ డి బాలరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు,ఎంపీడీఓలు,సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరుకై చర్యలు తీసుకుంటాం

- రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ఫిబ్రవరి 11 నవ భూమి జిల్లా ప్రతినిధి:-** మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసనసభ సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ .ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి అట్టివారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని



ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు. భూమి పూజ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రం అందజేత

**చేగుంట ఫిబ్రవరి 12 నవభూమి-** చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామంలోని14 నుండి 19 తేది వరకు శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ త్రయాహ్నిక కళ్యాణ రథోత్సవ కు ఆహ్వాన పత్రిక ను దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి , మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు బోనాల కొండాపూర్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ తాడం వెంగళరావు రాంపూర్ మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగమ్మ గోపాల్ రెడ్డి జోగమ్మ వెంకటరెడ్డి కొండాపూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ రంగమ్మ శ్రీకాంత్ రెడ్డి కన్యారం సతీష్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కంబాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి బిర్రు అనీష్‌కు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్





**మహబూబాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి:** కంబాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న బిర్రు అనీష్ తన ప్రతిభను చాటాడు. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్‌ఎస్) ఫలితాల్లో అర్హత సాధించి, తన కుటుంబం,పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ ద్వారా బిర్రు అనీష్ కు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్ బాబు,బిర్రు అనీష్‌ను అభినందిస్తూ, ఈ విజయాన్ని విద్యార్థి యొక్క కృషికి మంచి గుర్తింపు అంటూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది మా పాఠశాలకు గర్వకారణమని,విద్యార్థులు చదువులో మెరుగై, ఉన్నత స్థాయికి ఎదగాలని మేము కోరుకుంటున్నామని, మిగతా విద్యార్థులు కూడా అనీష్‌ను ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం జి. ఉప్పలయ్య, సోహెన్ బీ, ఆర్.శ్రీధర్ రెడ్డి, కె శ్రీనివాస్ రావు, తిరుపతి, సతీష్ కుమార్ ,సోమేశ్వర్మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, యుంగందర్, వెంకటేశ్వర్లు, కవిత, బిర్రు అనీష్‌ను అభినందిస్తూ, ఇది ప్రతిభావంతులైన విద్యార్థులకు గొప్ప అవకాశమని, మిగతా విద్యార్థులు కూడా ఇదే మార్గంలో కృషి చేయాలని సూచించారు.

# అధిక పింఛన్ వస్తుందని మోసం



**జన్నారం,నవభూమి:-** మండల కేంద్రంలో మంగళవారం బ్యాంకులో పని నిమిత్తం డబ్బులు విత్ డ్రా చేసుకున్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన చిన్నం కిష్టయ్య వృద్ధుడిని నమ్మించి గవర్నమెంట్ వృద్ధులకు 4000 పింఛన్ పెంచుతుందని దీనికోసం దరఖాస్తు చేయాలని జిరాక్స్ సెంటర్ వద్దకు తీసుకువచ్చి అతని వద్ద ఉన్న 2000 రూపాయలతో గుర్తు తెలియని వ్యక్తి పరారయ్యాడని వృద్ధుడు ఆవేదన చెందాడు.

# వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటాం

## హెల్త్ కాంటాక్ట్ ఫైల్ నరసింహులు

**మర్పల్లి నవభూమి:** ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవలు ఎప్పటికప్పుడు రోగులకు ఎంతనో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు మంగళవారం ట్రెండ్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పైల నరసింహులు మాట్లాడుతూ మర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సేవలు మరువలేని అని ఆయన గుర్తు చేశారు రోగులకు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే మెరుగైన సేవలు అందించేందుకు డాక్టర్లు వైద్య సిబ్బంది మొత్తం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని ఆయన కొనియాడారు ఇందులో భాగంగా మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఎలాంటి రోగులైన వచ్చే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ దీనికోసం తమకు ఇచ్చిన బాధ్యతను పై డాక్టర్లతో సహా చిన్న సిబ్బంది వరకు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంటామని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# యథేచ్ఛగా అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం పనులు

- ఫిర్యాదు చేసిన బేఖాతర్ చేస్తున్న చేవెళ్ల మండల టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమాలను తొలగించే అధికారం ఉన్న అటువైపు తొంగి చూడని వైనం
- చేవెళ్ల మండల పరిధిలో వందకు పైగా అక్రమ లేఅవుట్లు
- నిత్యం అవినీతి ఆరోపణలతో నిస్సిగ్గుగా నిస్సహాయ నిద్రావస్థలో జోగుతున్నారు
- చీకటి దందాకు వెలుగులు నింపుతున్న చేవెళ్ల విద్యుత్ అధికారులు
- ప్రభుత్వఆదాయానికి అధికారులే అడ్డంకిగా మారారు
- కొంతమంది అవినీతి అధికారుల విధి నిర్వహణతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందంటున్న పలువురు అధికార నేతలు





**చేవెళ్ల, ఫిబ్రవరి 11 నవ భూమి :**గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు అలవాటుపడ్డ కొందరు రియల్ ఎస్టేట్ రాజకీయ నాయకులు గ్రామాల అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా ఇల్లీగల్ లేఔట్ లు వేసి, అమాయక ప్రజలకు ప్లాట్లు అంటగడుతూ జేబులు నింపుకుంటున్నారు. అనుమతులు లేని లేఔట్లకు లేనిది ఉన్నట్టుగా చూపి ప్లాట్ల వినియోగదారులను బోల్తా కొట్టిస్తున్నారు. ఈ మోసపూరిత మహా యజ్ఞానికి పలువురు స్థానిక రాజకీయ ప్రజా ప్రతినిధులు ముందుండి నడిపిస్తున్నారు. అప్పుడు చేసిన అక్రమాలకు ఆనవాయితీగా అలవాటుగా ఇప్పుడు చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలపరిధిలో పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ లేఅవుట్లు కోకోల్లలు. అధికారులంతా ఎన్నికల హడావుడిలో ఉన్నారు. ఇదే అదనుగా మండలంలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధమని గతంలో అధికారులు నిలిపివేసిన నిర్మాణాలు తిరిగి ప్రారంభమైపోతున్నాయి. చేవెళ్ల మండలం మల్లారెడ్డి గూడ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 582, 583 లో సుమారు 13 ఎకరాలలో ఇమామ్ కన్స్ట్రక్షన్ పేరుతో 2019 లో అక్రమ లేఔట్ నిర్మాణం జరిగింది . ఈ లేఔట్‌లో కొన్న ప్లాట్ విస్తీర్ణం సుమారు (10 గుంటలు ) లలో వినియోగదారుడు బిల్డింగ్ అనుమతులు లేకుండా, అక్రమంగా ఇప్పుడు ఫామ్ హౌస్ నిర్మాణాన్ని పూర్తిచేసే పనిలో పడ్డారు. గతంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఈ అక్రమ భవన నిర్మాణాన్ని ఆపాలని నోటీసులు ఇచ్చి, నిర్మాణం పనులు అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు. తాజాగా మళ్లీ పనులు ప్రారంభించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ అక్రమ నిర్మాణ పనులకు విద్యుత్ ను, చేవెళ్ల సబ్‌స్టేషన్ అధికారులు, మల్లారెడ్డి గూడ గ్రామ గేటునుండి గ్రామంలోకి వెళ్లే వీధిలైట్ల స్తంభాల నుండి, నేరుగా ఈ వెంచర్ కు కనెక్షన్ ఇవ్వటంతో , ఇంటి నిర్మాణ సమయంలో సీకు కట్టింగ్, ఫిల్లర్ కట్టింగ్ వంటి పెద్ద మిషన్లను వాడటంతో గ్రామంలో లైట్లు వెలగక గ్రామానికి కరెంటు కష్టాలు మొదలయ్యాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మిషన్లు పనిచేస్తున్న సమయంలో కరెంటు లోడ్ సరిపోక మా ఇళ్ళలో లైట్లు రావడం లేదని, మల్లారెడ్డి గూడ గ్రామంలో నాలుగు వెంచర్లకు ఇదే లైను నుండి కరెంటు ఇవ్వటంతో పెద్ద సమస్యగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ చేవెళ్ల సబ్ స్టేషన్ ఎఈ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన కనీసం స్పందించని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డి గ్రామ పరిధిలోని పలు వెంచర్లకు ఎలాంటి ప్రభుత్వ



అనుమతులు లేవని, అందులో నిర్మించే భవన నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు, కనీసం గ్రామపంచాయతీ ఎన్‌ఓసి కూడా లేదని తెలిపారు. ఈ అక్రమ భవన నిర్మాణాలపై మండల టౌన్ ప్లానింగ్ అధికారులకు ( ఎంపీఓ )కు ఫిర్యాదు చేసిన తూతు మంత్ర చర్యలలో భాగంగా, గ్రామ కార్యదర్శికి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారని, స్థానికులు ఫిర్యాదు చేసినా చూస్తామన్నారే తప్ప ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

**గ్రామ కార్యదర్శి కళ్ళముందే అక్రమ నిర్మాణం**

గ్రామ పంచాయతీకి కనుచూపు మేరలో 2 నెలలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్ళముందు భవన నిర్మాణం పనులు జరుగుతుంటే రోజు నిర్మాణం ముందు నుంచే వెళ్తున్న సెక్రటరీ అటువైపు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపించారు. అక్రమాలపై పత్రికల్లో కథనాలు వెలువడిన జిల్లా, మండల టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి స్పందన లేకపోవడం అధికారుల విధి నిర్వహణపై అవినీతి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి . స్థానిక మండల టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం లేదన్న స్థానికుల ఆరోపణలపై డి ఎల్ పి వో కు ఫోన్లో ఫిర్యాదు చేయటంతో, వారి ఆదేశాలతో కదిలిన ఎంపీవో తూతు మంత్రంగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. నిర్మాణాన్ని నిలిపివేయాలని కార్యదర్శి చెప్పినప్పటికీ, భవన యజమాని ఖాతరు చేయకుండా, సాక్షాత్తు కార్యదర్శి కళ్ళముందే యథేచ్ఛగా అక్రమ నిర్మాణ పనులు చేపట్టడం వెనుక స్థానిక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా జిల్లా, మండల అధికారులు అధికారులంతా ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నారు. సాధారణ విధులపై దృష్టిసారించే అవకాశం లేకుండాపోయింది. ఇదే అదనుగా భావించిన భవన నిర్మాణదారులు, గతంలో నిలిపివేసిన అక్రమ భవనం నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేలోపు భవన నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో శరవేగంగా పనులు చేపడుతున్నారు. దీనిపై స్థానికులు జిల్లా పంచాయతీ అధికారికి, మండల టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు . ఈ లేఅవుట్ చేసింది స్థానిక ప్రజా ప్రతినిధి కావటంతోనే అధికారులు వారికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై డి ఎల్‌పివోను వివరణ కోరగా ఎన్నికల బిజీలో ఉన్నామని, ఇప్పుడు ఏం చేయాలని సమాధానం ఇచ్చారు. అక్రమాలకు ఊతమిస్తున్న అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో ఇంత అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మండల టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం లేదని, దీనిపై నేరుగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ బోర్డ్‌పై ముసాయిదా జాబితా

**చేగుంట ఫిబ్రవరి 12 నవభూమి-**మెదక్ జిల్లా చేగుంట మండలం ఎంపీడీవో కార్యాలయంలో ముసాయిదా జాబితాను నోటీస్ బోర్డ్ పై వేసిన ఎంపీడీవో మరియు సిబ్బంది అందజేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎలక్షన్ 2025 మండలం నందులో 12 ఎంపీటీసీలు గాను ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లో 71 మొత్తం ఓటర్ల సంఖ్య 32, 335 అందులో స్త్రీలు 16 వేల 749 పురుషులు 15 వేల 386 గా గుర్తించి ఎంపిటిస ల వారీగా ఏర్పాటు చేస్తూ ముసాయిల జాబితాను ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి



సీనియర్ అసిస్టెంట్ విజయ్ సందీప్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు